క్లుప్తంగా

వలంటీర్లకు బయోమెట్రిక్ పరికరాల అందజేత

కోవెలకుంట్ల: స్థానిక మేజర్ గ్రామ పంచాయతీలోని నాల్గవ గ్రామ సచివాలయ వలంటీర్లకు శనివారం బయోమెట్రిక్ పరికాలు పంపిణీ చేశారు. కొందరికి స్కానర్లు లేకపోవడంతో ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి ఆర్థిక సహకారంతో అందజేశారు. ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ మెట్ల సరళ ఆధ్వర్యంలో తొమ్మిది మందికి వీటిని ఇచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి, ఈఓ గోపీనాథ్ పాల్గొన్నారు.

సోలార్ ఏజెన్సీ కార్యాలయం ప్రారంభం

బనగానపల్లెరూరల్: స్థానిక ఎల్ఐసీ కార్యాలయం ఎదుట యాంప్లిటస్ పవర్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిడెట్ కంపెనికి చెందిన సోలార్ ఏజెన్సీ కార్యాలయాన్ని శనివారం వైఎస్సార్‌సీపీ నాయకులు కాటసాని ఓబులరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు గాథంశెట్టి వేణుగోపాల్, ఎన్జీవో సంఘం నాయకులు నల్లగట్ల వెంకటేశ్వర్లు, సంస్థ ఎండీ మహబూబ్‌సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంగా మహిళా మార్టు

బేతంచెర్ల: స్వచ్ఛందంగా పొదుపు మహిళల భాగస్వామ్యంతో ఐకమత్యంగా 1600 పొదుపు గ్రూపుల తోడ్పాటుతో మహిళా మార్ట్ ఏర్పాటు చేసుకున్నామని మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీదేవి, కోశాధి కారి కన్యకుమారి, పొదుపు గ్రూపుల మహిళలు భూలక్ష్మి, వరలక్ష్మి, నసీమా అన్నారు. శుక్రవారం స్థానిక వైకేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 13న బేతంచెర్ల పట్టణంలో జరిగిన టీడీపీ బహిరంగ సభలో నాయకురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి ఒక్కోపొదుపు గ్రూపు నుంచి రూ. 2వేలు వసూలు చేశారని మాట్లాడం భావ్యం కాదన్నారు. బేతంచెర్ల మండలంలో 1600 పొదుపు గ్రూపులు ఒక్కో గ్రూపు రూ. 2వేల చొప్పున్న చెల్లించడంతో రూ. 32 లక్షలతో మహిళా మార్టు ఏర్పాటు చేసుకున్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా ఎవ్వరి ప్రమేయం లేకుండా మహిళా మార్టును కొనసాగిస్తున్నామన్నారు.

గిడ్డంగి తనిఖీ

బనగానపల్లె: బనగానపల్లె పట్టణంలోని హౌసింగ్ గిడ్డంగిని పీడీ ప్రభాకర్‌నాయుడు శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టాక్‌ను పరిశీలించారు. హౌసింగ్ అధికారులతో పీడీ మాట్లాడుతూ నియోజకవర్గంలో గృహ నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, అర్హులందరికీ గృహాలు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈఈ కృష్ణారెడ్డి, ఏఈ భాస్కర్‌లు పాల్గొన్నారు.

అలసత్వం వహిస్తే సహించం

డోన్ : అంగన్‌వాడీ కార్యకర్తలు విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదని ప్రాజెక్టు అధికారి నిర్మల హెచ్చరించారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో ప్యాపిలి, డోన్, బేతంచెర్ల మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీ కార్యకర్తలు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలన్నారు. రికార్డులు సక్రమంగా ఉంచడంతో పాటు విద్యార్థులు, బాలింతలు, గర్భిణులకు అందించే మెనూ విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూసుకోవాలన్నారు. సమావేశంలో సీడీపీఓ షంషాద్‌బేగం తదితరులు పాల్గొన్నారు.

కుందూనది కాలుష్యంపై నేడు సమావేశం

కోవెలకుంట్ల: స్థానిక శివాలయ ఆధ్యాత్మిక కేంద్రంలో కుందూనది కాలుష్యంపై ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకుడు కరీంబాషా తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నది ఎగువ ప్రాంతాల నుంచి విడుదలయ్యే వ్యర్థాలతో నీరు కలుషితమవుతోందన్నారు. కుందూనదిని పరిరక్షించుకోవడానికి చేపట్టిన చర్యల్లో భాగంగా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆలయాభివృద్ధికి విరాళం

బనగానపల్లె: మండలంలోని టంగుటూరు గ్రామంలో వెలసిన పెద్దమ్మ తల్లి ఆలయానికి రాష్ట్ర వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి రూ.50వేల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శేషిరెడ్డి ఆలయ మర్యాదలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భార్గవ్‌రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, భాస్కర్‌రెడ్డి, దాశీచంద్రశేఖర్‌రెడ్డి, బాల గంగధర్‌రెడ్డి, కాతా వెంకటసుబ్బారెడ్డి, మహిపాల్‌రెడ్డి, వెంకటస్వామి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

డోన్ టౌన్ : బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి అని డీఈఓ సుధాకర్ రెడ్డి అన్నారు. స్థానిక మండల విద్యా కార్యాలయంలో శనివారం హెచ్ఎంలతో నిర్వహించిన సమావేశం డీఈఓ మాట్లాడారు. డ్రాప్అవుట్స్ సంఖ్య తగ్గించాలని, ప్రతి విద్యార్థి ఇంటికి వెళ్లి స్కూల్‌కు వచ్చే విధంగా బాధ్యతగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐదేళ్లు నిండిన బాల బాలికలు ఇచ్ఛింతగా స్కూళ్లకు పంపేలా ప్రజలను చైతన్యపరచాలన్నారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. అదేవిధంగా జగనన్న విద్యా కానుక పంపిణీ వివరాలను ఎంఈఓ ప్రభాకర్‌ను అడిగి తెలుసుకున్నారు.

సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం

- ఎమ్మెల్యే కాటసాని, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి



కలుగొట్లలో సీసీరోడ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల

కోవెలకుంట్ల: సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం కోవెలకుంట్ల మండలం కలుగొట్ల గ్రామంలోని కోట, దుర్గమ్మ, వడ్డెవీధి తదితర ప్రాంతాల్లో రూ. 1.05 కోట్లతో పూర్తయిన సీసీరోడ్లు, డ్రైనేజీని ప్రారంభించారు. కార్యక్రమానికి ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, కోవెలకుంట్ల మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, న్యాయ విభాగ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, మండల ఇన్‌చార్జ్ భీమిరెడ్డి ప్రతాప్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. అనంతరం గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు మాచిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ మాట్లాడారు. ప్రభుత్వం కులమతాలు, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు వర్తింపజేస్తోందన్నారు. గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థను ఇతర రాష్ట్రాలు సైతం కొనియాడుతున్నాయని పేర్కొన్నారు.

కలుగొట్లను అభివృద్ధిలోఅగ్రగామిగా నిలుపుతాం: కలుగొట్ల గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలుపుతామని ఎమ్మెల్యే కాటసాని తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన వినతుల మేరకు ఆయా కాలనీలోల రూ. 1.05 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అబ్దుల్ సత్తార్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎల్వీ సుధాకర్‌రెడ్డి, లోకేశ్వరరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, డీవీశేషిరెడ్డి, మోహన్‌రెడ్డి, గ్రామ నాయకులు రాచంరెడ్డి రాంభూపాల్ రెడ్డి, రాజారెడ్డి, నరసింహారెడ్డి, కృష్ణారెడ్డి, బూస సురేంద్రనాథరెడ్డి, అమర్‌నాథరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, బూస భాస్కర్‌రెడ్డి, ఎంపీడీఓ రాధిక, తహసీల్దార్ పుష్పకుమారి, వైఎస్సార్‌సీపీ నాయకులు హరినాథరెడ్డి, రామిరెడ్డి, రామసుబ్బారెడ్డి, జోళదరాశి సుబ్బరాయుడు, వీరారెడ్డి పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం సీఎం జగన్‌తోనే సాధ్యం

అవుకు: జాతిపిత గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సీఎం జగన్ మోహన్ రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని అన్నవరం, నిచ్చెనమెట్ల, చిన్నకొట్టాల గ్రామాల్లో శనివారం ఎమ్మెల్యే కాటసాని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు కాటసాని ప్రసాద్ రెడ్డి, అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటేశ్వర్లు తదితరులతో కలిసి ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి అవ్వా వైఎస్సార్ పింఛన్ కానుక అందుతుందా.. అమ్మా మీకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా.. అంటూ అడుగుతూ ముందుకు సాగారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన వివరాల బుక్‌లెట్‌ను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. అవుకు రిజర్వాయర్ కిందే ఈ గ్రామాలు ఉన్నాయని, సీ ఫేజ్ నీరు ఎక్కువగా వచ్చినందన భూముల్లో జమ్ము వచ్చి, బీళ్లుగా మారుతున్నాయని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కాటసాని ఎమ్ఐ డిజైన్ అధికారులను రప్పించి ఒక డ్రైన్ ఏర్పాటుకు నివేధికలు తయారు చేయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఓ అబ్దుల్ హక్, ఎంఈఓ శ్రీధర్ రావు, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్, పీఆర్, ట్రాన్స్ కో ఏఈలు క్రిష్ణారెడ్డి, కరిముల్లా, గౌస్, పక్కీరయ్య, ఏపీఎం విజయగోపాల్, ఎంపీటీసీ గోపవరం గోపాల్ రెడ్డి, సర్పంచ్ పార్వతమ్మ, మాజీ సర్పంచ్ చెన్నప్ప, నాయకులు మాదిరెడ్డి సాయినాథ్ రెడ్డి, అట్ల పార్థసారథి రెడ్డి, కాటసాని రాజేశ్వర రెడ్డి, అట్ల గోవర్ధన్ రెడ్డి, మాదిరెడ్డి కాశిరెడ్డి, అట్ల రామ క్రిష్ణా రెడ్డి, గడ్డం వెంకటరామిరెడ్డి, అట్ల రామచంద్రారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాజారెడ్డి, సూర్య ప్రకాశ్ రెడ్డి, వెంకటరాముడు, బాల తిమ్మయ్య, వెంకటేశ్వర్లు, సుబ్బయ్య, నాగేంద్రుడు, సుబ్బరాయుడు, బాల మద్దిలేటి, రామక్రిష్ణయ్య,ఈడిగ వెంకటరాముడు, సచివాలయ మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

అభివృద్ధి పనులను ప్రారభించిన ఎమ్మెల్యే

అన్నవరం గ్రామ పంచాయతీ పరిధిలో రూ.1.69కోట్లతో పూర్తయిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు. రూ.35లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రూ.21.8లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రం, రూ.17.5 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లీనిక్ సెంటర్, రూ.5లక్షలతో నిర్మించిన శుద్ధజల కేంద్రం, అలాగే నిచ్చెనమెట్ల గ్రామంలో రూ.65లక్షలతో నిర్మించిన డ్రైనేజీలు, రూ.25లక్షలతో నిర్మించి సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు.

ప్రజలకు అండగా వలంటీర్లు

ఈ చిత్రంలో మహిళకు కోడిగుడ్లు అందజేస్తున్న రామచంద్రుడు బనగానపల్లె సచివాలయం–2 పరిధి వలంటీర్. కరోనా సమయంలో వలంటీర్లు చేసిన సేవలను ప్రజలు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారు. ఆ సమయంలో ఇబ్బందులు పడుతున్న తన పరిధిలోని ప్రజలకు రామచంద్రుడు అండగా నిలిచాడు. నిత్యావసర సరుకుల, మాస్క్‌లు, విద్యార్థులకు ప్రభుత్వం అందజేసే గుడ్లు, నగదు అందజేస్తూ ఆదుకున్నాడు. ఎప్పటికప్పుడు ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీస్తూ మందులు అందజేసి ధైర్యాన్ని నింపాడు.



కోడిగుడ్లు అందజేస్తున్న వలంటీర్ రామచంద్రుడు (ఫైల్)

వలంటీర్ల సేవలు మరువలేనివి



అంకితభావంతో ప్రజాసేవ చేస్తున్న వలంటీర్ల సేవలు మరువలేనివి. మా ప్రాంత వలంటీర్ రామచంద్రుడు అన్నివిధాలుగా ప్రజలకు అండగా నిలుస్తున్నాడు. ప్రత్యేకించి కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలందించాడు. తాము బయటకు రాలేని పరిస్థితుల్లో నిత్యావసర సరుకులు అందజేసి ఆదుకున్నాడు. నిజాయతీగా ప్రజలకు సేవలందించే వలంటీర్లను కొందరు నాయకులు విమర్శించడం మంచి పద్ధతి కాదు.

– సి నాగమ్మ ఎన్జీవో కాలనీ బనగానపల్లె

సెల్ ఫోన్ల దొంగల ముఠా అరెస్టు

- 50సెల్ ఫోన్లు, కారు స్వాధీనం

డోన్ టౌన్ : సెల్ ఫోన్లు దొంగలించే ముఠాను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు పట్టణ సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో శనివారం సాయత్రం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ముద్దాయిలను అరెస్టు చూపుతూ వివరాలు వెల్లడించారు. బేతంచెర్ల రోడ్డులో ఉన్న సుంకులమ్మగుడి వద్ద పట్టణ ఎస్ఐ శరత్‌కుమార్ రెడ్డితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా బేతంచెర్ల వైపు నుంచి డోన్‌కు వస్తున్న ఏపీ39డిజెడ్.6111 కారును సిబ్బంది తనిఖీ చేశారన్నారు. చిగురమానుపేటకు చెందిన ఎరుకలి రవి అలియాస్ పిలక రవి, ఎరుకలి కావటి సతీష్, ఎరుకలి నవాగ్ అలియాస్ నవీన్, ఎరుకలి కావటి వినయ్, ఎరుకలి కావటి గౌతమ్ అలియాస్ గౌతంరాజు వద్ద 50సెల్ ఫోన్లు ఉన్నట్లు గుర్తించారన్నారు. వారిని అదుపులోకి తీసుకోని విచారించగా వారం రోజుల క్రితం డోన్ నుండి బయలు దేరి చెన్నై, తిరుపతికి వెళ్లి రద్దీ ప్రాంతాల్లో సెల్ ఫోన్ల చోరీకి పాల్పడినట్లు తెలిపారు. మైదుకూరు వద్ద గుర్తు తెలియని వ్యక్తి నుంచి 20లీటర్ల నాటు సారా కొనుగోలు చేసుకోని వస్తున్నట్లు తెలిపారు. దొంగలించిన సెల్ ఫోన్లను హైదారాబద్‌కు చెందిన ఖాజా నిజాముద్దీన్ అనే వ్యక్తికి ఇప్పటి వరకు దాదాపు 3,500 సెల్ ఫోన్లను విక్రయించారని విచారణలో ముద్దాయిలు అంగీకరించారన్నారు. వీ నుంచి 50సెల్ ఫోన్లు, కారు, రూ.1.80లక్షల నగదు ,20లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా జడ్జి రిమాండ్‌కు ఆదేశించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ భాస్కర్, సిబ్బంది చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

హౌసింగ్ ఏఈగా రామ్మోహన్ రెడ్డి

బేతంచెర్ల: మండల హౌసింగ్ ఏఈ శేఖర్ బాబు నగర పంచాయతీ ఏఈగా బాధ్యతలు చేపట్టారు. ఆయన స్థానంలో కొలుముల పల్లె గ్రామ సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కుంచె రామ్మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.

నాటుసారా స్వాధీనం

కొలిమిగుండ్ల: మండలంలో వేర్వేరు ప్రాంతాల్లో శనివారం 200 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రమేష్‌రెడ్డి తెలిపారు. అవుకు మండలం కొండమనాయినపల్లెకు చెందిన పెనుగొండ వెంకటేష్, ఓబన్నతోపాటు ఎర్రగుడికి చెందిన మెడసరి గంగరాజు, బెలుంకు చెందిన నాగరాజు ను పెట్నికోట సమీపంలో అదుపులోకి తీసుకొని 120 లీటర్ల నాటు సారా,బైక్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు.

ప్రతి సచివాలయాలలో 'స్పందన'

సంజామల: ప్రతి సచివాలయంలో స్పందన కార్యక్రమం సోమవారం నుంచి నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నాగకుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సచివాలయాల్లో మధ్యాహ్నం 3 నుంచి 5 సాయంత్రం గంటల వరుకు ప్రతి రోజు స్పందన కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజలు తమ సమస్యలపై అర్జీలు సచివాలయంలో సమర్పించి రిజిష్టర్ చేసుకుని రశీదు తీసుకోవాలని సూచించారు.

ఇన్‌చార్జ్ ఎంఈఓగా రామకృష్ణయ్య

ప్యాపిలి: ప్యాపిలి–1 ఇన్‌చార్జ్ ఎంఈఓగా రామకృష్ణయ్య శనివారం బాధ్యతలు తీసుకున్నారు. బనగానపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎంగా పని చేస్తున్న రామకృష్ణయ్యకు ఇన్‌చార్జ్‌గా ఎంఈఓగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

మద్యం బాటిళ్ల స్వాధీనం

డోన్ టౌన్ : మండల పరిధిలొని చిన్న మల్కాపురంలో అక్రమంగా మద్య విక్రయిస్తున్న తెలుగు భాస్కర్ అదుపులోకి తీసుకుని 20 క్వాటర్ బాటిళ్ళను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని రూరల్ ఎస్ఐ సుధాకర్ రెడ్డి తెలిపారు. కోర్టులో హాజరు పరచగా జడ్జి రిమాండ్‌కు ఆదేశించినట్లు ఎస్ఐ తెలిపారు.

మృత్యువాతపడుతున్న జింకలు

డోన్ : అటవీ ప్రాంతంలో ఉండాల్సిన జంతువులకు ఆహారం, నీటి కోసం పట్టణాల వైపు దారి మళ్లాయి. రోడ్లు దాటుతూ వరుసగా మృత్యువాత పడుతున్నాయి. నిన్న దుప్పి, నేడు జింకలు ఉడుములపాడు వద్ద 44వ జాతీయ రహదారి దాటుతూ మృత్యువాతపడ్డాయి. శనివారం మృతి చెందిన జింకకు పశు సంవర్ధక శాఖ ఏడీఏ డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో సహాయకులు బాషా తదితరులు పోస్టుమార్టం నిర్వహించారు. దహన సంస్కారాల నిమిత్తం జింక కళేభరాన్ని అటవీశాఖ అధికారులకు అప్పగించారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి

సంజామల: జగనన్న కాలనీల్లో లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా చైతన్య పరచాలని ఈఈ మాధవరావు సంబంధిత అధికారులకు సూచించారు. మండల పరిధిలోని ఆకుమల్ల, బొందలదిన్నె గ్రామాల జగనన్న కాలనీ లేఅవుట్లను శనివారం ఆయన సందర్శించారు. ఈఈ మాట్లాడుతూ ఇంకా గృహ నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారులను కలిసి త్వరగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

విద్యుత్ లైన్‌మెన్‌కు గాయాలు

డోన్ టౌన్ : మండల పరిధిలోని సోంపురం గ్రామ సమీపంలో బైకు అదుపుతప్పడంతో అసిస్టెంట్ లైన్‌మెన్ నాగార్జునకు తీవ్ర గాయాలు అయ్యాయి. శనివారం స్వగ్రామం రంగాపురం నుంచి విధులకు సోంపురంకు బైకుపై వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు విద్యుత్‌శాఖ సిబ్బంది తెలిపారు. డోన్‌లోని ఒక ప్రైవేట్ వైద్యశాలలో ప్రథమ చికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తీసుకెళ్లారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

డోన్ టౌన్ : పట్టణంలోని ఎరువులు, క్రిమి సంహారక మందులు, విత్తనాల దుకాణాలను ఆత్మకూరు వ్యవసాయ సంచాలకులు ఆంజనేయులు డోన్ ఏఓ అబ్దుల్ షఫితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు దుకాణాల్లో రికార్డులకు సరుకు నిల్వలకు వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించి మందలించారు. రికార్డులను ఎప్పటికప్పుడు సరి చూసుకోవాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

బీపీ శేషారెడ్డిని విమర్శిస్తే ప్రజలు క్షమించరు

బేతంచెర్ల: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, డోన్ టీడీపీ ఇంచార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి కనీసం వార్డు మెంబర్లుగా గెలవని వారు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని విమర్శించే అర్హత లేదని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, ఉర్దూ అకాడమీ సభ్యులు మూర్తుజావలి, స్టేట్ మైనార్టీ కార్పొరేషన్ డైరక్టర్ ఖాజాహుసేన్ అన్నారు. శనివారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బస్సు యాత్రలో టీడీపీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించకుండా టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి, నాయకులు బుగ్గన ప్రసన్నలక్ష్మి, రాఘవ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడం భావ్యం కాదన్నారు. బేతంచెర్ల పట్టణంలో బీపీ శేషారెడ్డి సేవా భావంతో గుడి,బడి , కళ్యాణ మండపాలు నిర్మించడమే కాకుండానాపరాళ్ల పరిశ్రమ అభివృద్ధి చెందడానికి, సిమెంట్ నగర్ గ్రామంలో పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు కావడానికి తోడ్పాటు అందించారన్నారు. తాత బాటలో నడుస్తూ ఆర్థిక మంత్రి బుగ్గన నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడన్నారు. గ్రూపు మహిళల నుంచి డబ్బులు వసూలు చేసి మంత్రి బుగ్గన అకౌంటులో వేశారని విమర్శించే తగదని... రూ. 100 తీసుకున్నట్లు నిరుపించినా నగర పంచాయతీ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తామని చలం రెడ్డి ధర్మవరం సుబ్బారెడ్డికి సవాల్ విసిరారు. కొలుములపల్లె పంచాయతీలో పోలీసులను అడ్డం పెట్టుకొని సర్పంచ్ ఎన్నికల్లో గెలిచామని అవాస్తవాలు మాట్లాడిన టీడీపీ నాయకుడు రాఘవ రెడ్డి... నీవు, నేను వార్డు మెంబర్‌గా నిలబడదాం ఎవ్వరు గెలుస్తారో చుద్దాం అని వైఎస్సార్ నాయకుడు ఎద్దులన్న సవాల్ విసిరారు.



మాట్లాడుతున్న నగర పంచాయతీ చైర్మన్

ముగ్గురిపై కేసు నమోదు

డోన్ టౌన్ : పట్టణ సమీపంలోనిని వైఎస్ నగర్ వద్ద ఉన్న జాతీయ రహదారిపై పాత మనస్పర్థలు కారణంగా గోడవ పడుతున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పట్టణ పోలీసులు తెలిపారు. కృష్ణ, గుండాలు పక్క పక్క షాపు యజమానులు. జాతీయ రహదారిపై ఫిల్టర్ వాటర్, గుజరి వ్యాపారం నిర్వహించుకుంటున్నారు. శనివారం వీరు పాత మనస్పర్థల కారణంగా గొడవ పడుతూ కర్రలు, రాడ్లతో దాడులకు పాల్పడడంతో ప్రజలకు భయభ్రాంతులకు గురయ్యారు. వీరితో పాటు గుండాల కుమారుడు రవిపై న్యూసెన్స్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

జగనన్న కాలనీలో పర్యటించిన జెడ్పీ చైర్మన్



ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, హౌసింగ్ పీడీ భాస్కర్‌నాయుడు

కొలిమిగుండ్ల: మండల కేంద్రం కొలిమిగుండ్ల 544–డీ జాతీయ రహదారి పక్కలోని జగనన్న కాలనీని శనివారం జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి హౌసింగ్ పీడీ భాస్కర్‌నాయుడితో కలిసి పరిశీలించారు. కాలనీలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి లబ్దిదారులతో వారు మాట్లాడారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి గృహ ప్రవేశాల చేయాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయించారని, ఆ మేరకు ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసేలా చర్యలు తీసుకుంటున్నామని పీడీ జెడ్పీ చైర్మన్‌కు వివరించారు. కార్యక్రమంలో డీఈ కృష్ణారెడ్డి, ఏఈ మద్దిలేటి,సిబ్బంది పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



మహిళకు సర్టిఫికెట్ అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: పేదల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు మంచిచేసే ప్రభుత్వానికి అండగా నిలువాలని, రాబోయే ఎన్నికల్లో సీఎం జగనన్నకు అండగా నిలువాలని కోరారు. మండల పరిధిలోని కనకాద్రిపల్లెలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ పాల్గొని 736 మంది లబ్ధిదారులకు వివిధ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జెడ్పీ చైర్మన్ మాట్లాడుతు సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ఏ విధంగా పని చేస్తున్నాయో ఒక్క సారి ప్రజలు ఆలోచించాలని సూచించారు. గతంలో పింఛన్‌లు తీసుకోవాలంటే అవ్వాతాతలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో అందరికీ తెలుసని, ఇప్పుడు మాత్రం వలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి ఇస్తున్నారన్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ దోనీ ఆల్‌ఫ్రెడ్, ఎంపీడీఓ ప్రసాద్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ మొలక రాజారెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షుడు సూరపురెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ డాక్టర్ దస్తగిరి, టీసీ వెంకట్రాముడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డి, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు లాయర్ మహేశ్వరరెడ్డి, గ్రామైక్యసంఘం సభ్యులు ప్రభావతి, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్యాపిలి: మండల పరిధిలోని కలచట్ల, గార్లదిన్నె గ్రామాల్లో శనివారం తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ బాలకృష్ణుడు అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్, ఎంపీడీఓతో కలిసి సర్పంచులు రమాదేవి, సీమ మనోహరమ్మ ప్రజలకు వివిధ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కర్నూలు కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ సీమ సుధాకర్ రెడ్డి, ఏఓ మహబూబ్ బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బేతంచెర్ల: అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందజేయడానికీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీకృష్ణ, మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ రామచంద్రుడు, సింగిల్ విండో అధ్యక్షులు నారాయణ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం సర్పంచ్ గుమ్మగాల్ల రాజు, తహసీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి, ఎంపీడీఓ వెంగన్న ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. 2015 ధృవ పత్రాలను లబ్ధిదారులకు వారు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రంగ స్వామి, ఎంపీటీసీలు నాగశేషు, వెంకట లక్ష్మమ్మ, ఈఓ ఆర్డీ ఈశ్వరన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగేశ్వర్‌రెడ్డి, గూని నాగరాజు, తిరుమలేశ్వర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, తిమోతి, మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, ఉపసర్పంచ్ సత్యం రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



లబ్ధిదారునికి ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

డోన్ : స్థానిక 11వ సచివాలయం పరిధిలో కౌన్సిలర్ మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు వివిధ ధ్రువీకరణ పత్రాలను మల్లికార్జునరెడ్డితో కలిసి ప్రోగ్రాం అధికారి రంగన్న అందజేశారు.

డోన్ : అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అందించడమే ధ్యేయంగా జగనన్న సురక్ష కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కామగానికుంట్ల, ఆవులదొడ్డి గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులు రాధమ్మ, మద్దిలేటిల అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ శ్రీనివాసులుతో కలిసి ఎంపీపీ ప్రజలకు వివిధ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు, ఈఓఆర్డీ వరప్రసాద్‌రావ్, డిప్యూటీ తహసీల్దార్ మధు, తిమ్మాపురం సర్పంచ్ సుంకులమ్మ, ఎంపీటీసీ చల్లా పార్వతమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు పెద్దతిమ్మారెడ్డి, దొరపల్లె చిరంజీవి, హేమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లెరూరల్: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు అవసరమైన ధ్రువీకరణ పత్రాల మంజూరు చేసేందుకు ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టిందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మానసవీణ అన్నారు. శనివారం మండలంలోని పసుపలలో ఎంపీడీఓ శివరామయ్య, యనకండ్ల గ్రామంలో డిప్యూటీ తహసీల్దార్ కిశోర్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. పసుపలలో 1280, యనకండ్ల లో 886 ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధుల అధికారుల చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో బనగానపల్లె మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, పసుపల సర్పంచ్ మోహన్‌బాబు, ఎంపీటీసీ మహేశ్వరి, వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ జిల్లా నాయకులు ఈశ్వర్‌నాయక్, పాపన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు కోడూరు రామచంద్రారెడ్డి, సాదుల శివశంకర్‌రెడ్డి, వడ్డె సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

కోవెలకుంట్ల: అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే 'జగనన్న సురక్ష' కార్యక్రమం లక్ష్యమని ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని 1వ గ్రామ సచివాలయ ఆవరణలో సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి చైర్‌పర్సన్‌తోపాటు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మెట్ల సరళ, ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు షాజహాన్, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి, గ్రామ సచివాలయ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. తహసీల్దార్ పుష్పకుమారి, ఎంపీడీఓ రాధిక ఆధ్వర్యంలో సచివాలయ పరిధిలోని ఆయా కాలనీల్లోని అన్ని అర్హతలు ఉండి నాలుగేళ్లకాలంలో ఇప్పటి వరకు వివిధ సంక్షేమ పథకాలు వర్తించని పేదల వివరాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హతే ప్రామాణికంగా 32 రకాల సంక్షేమ పథకాలు వర్తింప చేస్తోందన్నారు. ఏదేని సాంకేతిక కారణంతో పథకాలు అందని అర్హులకు పథకాలు వచ్చేలా చేసేందుకే నెల రోజుల పాటు జగనన్న సురక్ష కార్యక్రమం కొనసాగుతోందన్నారు. ఆయా కాలనీకు చెందిన పలువురికి కుల, ఆదాయ, పుట్టినతేదీ సర్టిఫికెట్లు, వన్‌బీ అడంగళ్లు అందజేశారు. కార్యక్రమంలో ఈఓ గోపీనాథ్, పశువైద్యాధికారి కృష్ణకుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరీష్, ఏపీఎం గురుస్వామి, వైఎస్సార్‌సీపీ నాయకులు చిక్కేపల్లి ప్రసాదరెడ్డి, గడ్డం వరప్రసాదరెడ్డి, గజ్జెలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంజామల: మండల పరిధిలోని పేరుసోముల సచివాలయ ఆవరణలో శనివారం అధికారులు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు వివిధ ధ్రువీకరణ పత్రాలను మండల ఉపాధ్యక్షుడు చిన్నబాబు, ఎంపీడీఓ నాగకుమార్, తహసిల్దార్ మల్లికార్జున రావు, పేరుసోముల సర్పంచ్ అందనం శృతి, రామిరెడ్డిపల్లె సర్పంచ్ సోమసుందర్ రెడ్డి తదితరులతో కలసి బనగానపల్లె స్పెషల్ ఆఫీసర్ వెంకటశివ అందజేశారు. 705 ధృవీకణ పత్రాలను లబ్ధిదారులకు అందజేశామని చిన్నబాబు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, ఏపీఓ ప్రకాష్ రావు, ఏపీఎం శేఖర్ పాల్గొన్నారు.



లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి



ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న దృశ్యం



ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న ఎంపీపీ మానసవీణ, ఎంపీడీఓ శివరామయ్య